
## 12 వ తేదీ మంగళవారం హనుమజ్జయంతి సందర్భంగా కార్యసిద్ధి ఆంజనేయస్వామికి విశేష పూజలు..



విభారే న్యూస్ మే 08 కర్నూలు జిల్లా ప్రతినిధి..జయ గురుదత్త శ్రీ గురుదత్త హనుమజ్జయంతి 12/05/2026 శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో కార్యసిద్ధి ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు సామూహికంగా ఉదయం 8 గంటలకు జరుగును. అభిషేకం 150-/ ఆకు పూజ 150-/వడమాల 250-/అభిషేకం,ఆకులతో అర్చన,వడమాల అన్నీ సేవలు కలిపి 516-/మన్యుసూక్త హోమం 2500-/హోమ సంకల్పం 116-/సాయంత్రం 6:30 గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం అందరూ ఆహ్వానితులే.జై శ్రీరామ్.!

## రేపు శ్రీ సూర్య దేవాలయంలో దత్తాత్రేయ స్వామికి అనగాష్టమి వ్రతం..

విభారే న్యూస్ మే 08 కర్నూలు జిల్లా ప్రతినిధి..జయ గురుదత్త శ్రీ గురుదత్తశ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజి దివ్య ఆశీస్సులతో 10-05-2026 తేదీన, ఆదివారము శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం నందు ఉదయం 9 గంటలకు శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి అనఘాష్టమి వ్రతం నిర్వహించబడును. ఈ వ్రతం చేసుకోవడం వల్ల గురు బలం పెరుగుతుంది ఉద్యోగము, వివాహము లో ఆటంకాలు తొలుగుతాయి,విద్య బుద్ధులు కలుగుతాయి, వైవాహిక జీవితంలో సమస్యలు



తొలిగిపోయి,సకల కష్టాల నుండి విముక్తి పొంది స్వామి వారి అనుగ్రహం కలుగుతుంది. అనఘాష్టమి వ్రతం ప్రధానముగా -1116/సామూహికంగా -200/-సంకల్పము-116/-వివరములకు సంప్రదించగలరు.ప్రద్యుమ్న కుమార్ శర్మ9440616198దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్..8896123777..

## బహిరంగ మరుగుదొడ్లపై మున్సిపాలిటీ దండయాత్ర--




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 08-నంద్యాల పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్?2025-26 కార్యక్రమంలో భాగంగా బహిరంగ మరుగుదొడ్ల నిర్మూలనపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్లను వినియోగించాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న మాట్లాడుతూ పరిశుభ్రమైన నంద్యాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్‌లో నంద్యాల ముందంజలో నిలవాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. పట్టణంలోని కాలనీలు, ప్రధాన వీధుల్లో పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ర్యాలీలో ఎంఈ గురప్ప యాదవ్, డీఈలు, టౌన్ ప్లానింగ్ అధికారి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్. శభరిష్. శానిటేషన్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, మెప్మా సిఎంఎం విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ప్లాస్టిక్‌పై కొరడా---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 08:- నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై నంద్యాల మున్సిపల్ అధికారులు ఉక్కుపాదం మోపారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న పట్టణంలోని పలు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి భారీ మొత్తంలో ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణ యజమానులపై జరిమానాలు విధించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని కమిషనర్ హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వ్యాపారులు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, కాగితపు సంచులు వినియోగించాలని సూచించారు.అనంతరం పట్టణంలోని అన్న క్యాంటీన్లను కమిషనర్ తనిఖీ చేసి పారిశుధ్యం, ఆహార నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు.తనిఖీల్లో మున్సిపల్ డీఈ రసూల్, శానిటేషన్ సూపర్‌వైజర్లు లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, ఏఈలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## చివరి మైలు వరకు ప్రభుత్వ సేవలు--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 08 :- ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ చివరి మైలు వరకు సమర్థవంతంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు.



రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆమె జిల్లాలో అమలవుతున్న పలు కార్యక్రమాల పురోగతిని వివరించారు."స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డు" కార్యక్రమం ద్వారా ప్రజలు ఆన్‌లైన్ సేవలను విస్తృతంగా వినియోగిస్తున్నారని, "మన మిత్ర" సేవలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దీంతో గ్రామాల్లోనే ప్రజలకు సేవలు అందుతూ సర్వీస్ రిక్వెస్ట్‌లు పెరిగాయని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా, ఆధునిక సౌకర్యాలతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. సాంకేతికత ఆధారిత పరిపాలనను మరింత బలోపేతం చేయాలన్నారు.నంద్యాల జిల్లాలో నెడ్క్యాప్ పీడీ, డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ పోస్టుల భర్తీ అవసరమని కలెక్టర్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా బనగానపల్లె గృహ నిర్మాణ లేఅవుట్లు, హౌసింగ్ సమస్యలు, పెండింగ్ బిల్లులపై కూడా వివరించారు. దీనిపై స్పందించిన సీఎం సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి--

### నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 08:-వేసవి కాలంలో ఇళ్ల దొంగతనాలు, చోరీలు జరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ సూచించారు.ప్రయాణాలకు వెళ్లే ముందు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, ఇళ్లకు నాణ్యమైన తాళాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బంగారం, నగదు వంటి విలువైన వస్తువులను ఇంట్లో కాకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100, 112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలు బయటకు వెళ్లేటప్పుడు బంగారు ఆభరణాలు కనిపించకుండా జాగ్రత్త పడాలని తెలిపారు.ఏటీఎంల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దని,



రద్దీ ప్రదేశాల్లో సెల్ ఫోన్లు, పర్స్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల సహకారంతోనే చోరీలను అరికట్టడం సాధ్యమవుతుందని ఎస్పీ తెలిపారు.

## ఈ-కేవైసీ పూర్తి చేయాలి--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 8:జిల్లాలోని తెల్ల రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 16,21,337 మంది సభ్యుల్లో ఇప్పటివరకు 15,65,916 మంది మాత్రమే ఈ-కేవైసీ పూర్తి చేశారని, ఇంకా 27,820 మంది చేయాల్సి ఉందన్నారు.రేషన్ కార్డుదారులు వెంటనే సమీప రేషన్ దుకాణం లేదా గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి బయోమెట్రిక్ వేలిముద్రలు లేదా కంటిపాప గుర్తింపుతో ఈ-కేవైసీ



ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు.ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంచడం, నకిలీ లబ్ధిదారులను గుర్తించడం, అక్రమాలను అరికట్టడం కోసం ఈ-కేవైసీ అవసరమని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తి చేయని పక్షంలో భవిష్యత్తులో రేషన్ సరుకులు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు నిలిచిపోయే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ప్రకటనలో స్పష్టం చేశారు.

## జీన్ హెన్రీ డ్యూనన్ట్ కు నివాళులు---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 08-నంద్యాలలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనన్ట్ కు నివాళులర్పించారు. రెడ్ క్రాస్ సేవలకు లక్ష రూపాయల విరాళం అందజేసిన ప్రముఖ వ్యాపారవేత్త గొల్ల సుదర్శనంను ఘనంగా సన్మానించారు.ప్రభుత్వ ఆసుపత్రి మహిళలు, తల్లి పిల్లల వార్డుల్లో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ తొలి వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రఫీక్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, ఆనంద్ గురూజీ, నాగేశ్వరరావు, ఉస్మాన్ భాష, వసుందర దేవి తదితరులు పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారంలో వేగం పెంచాలి--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 8: ప్రజా అర్జీలు, ఫిర్యాదుల పరిష్కారంలో అలక్ష్యం వద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. ఇ-ఫైళ్లను 24 గంటల్లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ప్రతి శుక్రవారం నియోజకవర్గాల్లో "ఫీల్డ్ గ్రీవెన్స్ డే" నిర్వహించి ప్రజల సమస్యలు స్వీకరించాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదులు పరిష్కరించాలని సూచించారు.ఆన్‌లైన్ సేవలు, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సేవలు మరింత సులభతరం అవుతాయని సీఎం పేర్కొన్నారు. డిసెంబర్ నాటికి అన్ని ప్రభుత్వ సేవలను వాట్సాప్‌లో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, టెక్నాలజీతో పాటు మానవీయ కోణంలో కూడా పరిపాలన సాగించాలని సీఎం తెలిపారు. సమావేశంలో మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ యంత్రాలకు దరఖాస్తులు ప్రారంభం---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 8: 2025-26 వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్రాలు అందజేయనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. నంద్యాల జిల్లాకు రూ.8.63 కోట్ల బడ్జెట్ కేటాయించారని పేర్కొన్నారు.భూమి కలిగిన రైతులు, అటవీ హక్కు పత్రాలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని, గత మూడు పంటల సీజన్లలో ఈ-పంట నమోదు తప్పనిసరి అని తెలిపారు. 2024-25లో సబ్సిడీ పొందిన వారు అర్హులు కారని స్పష్టం చేశారు.దుక్కి యంత్రాలు, నూర్పిడి యంత్రాలు, పిచికారీ పరికరాలు, ట్రాక్టర్లు తదితర వ్యవసాయ పరికరాలు రాయితీపై అందజేయనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు, మహిళా రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం రాయితీ ఉంటుందని పేర్కొన్నారు.రైతులు ఆన్‌లైన్ ద్వారా లేదా రైతు సేవా కేంద్రాల్లో మే 19 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. లబ్ధిదారుల ఎంపికను జాయింట్ కలెక్టర్ సమక్షంలో ఆన్‌లైన్ లాటరీ ద్వారా పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు.

## అహోబిలం సహజ మామిడి పండ్ల విక్రయాలు

నాణ్యమైన సహజ మాగిన అహోబిలం మామిడి పండ్లను ప్రజలు ఆదరిస్తున్నందుకు అహోబిలం గ్రీన్ ఫాం మ్యాంగోస్ వ్యవస్థాపకులు ఎ సి సుబ్బరాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యానికి ఎలాంటి హాని కలగకుండా సహజ పద్ధతిలో మాగించిన మామిడి పండ్లను వినియోగదారులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 10వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు కర్నూలు నగరంలోని కృష్ణానగర్ రామకృష్ణ స్కూల్ వద్ద మామిడి పండ్ల విక్రయాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే అదే రోజు ఉదయం 7 గంటలకు నంద్యాల పట్టణంలోని సంజీవ నగర్ డాబరాల మసీదు సమీపంలో గల గ్రీన్ హోం ఇంటీరియర్స్



వద్ద కూడా విక్రయాలు జరుగుతాయని చెప్పారు.కవర్లతో కిలో మామిడి పండ్ల ధర రూ 130 కాగా కవర్ లేకుండా కిలో రూ 100 గా నిర్ణయించినట్లు వెల్లడించారు. సహజంగా మాగిన రుచికరమైన మామిడి పండ్లను ప్రజలు కొనుగోలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు9849152599 8143848999

## రోడ్డుపై డ్రైనేజీ నీరు---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 08-నంద్యాల పట్టణంలోని 37వ వార్డు నందమూరి నగర్‌లో రోడ్డుపై డ్రైనేజీ నీరు ప్రవహిస్తుండటంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొదటి నీళ్ల ట్యాంకు ఎదురుగా ఉస్మానియా గని మసీదు వెళ్లే రహదారిలో డ్రైనేజీ పనులు సగంలో నిలిచిపోవడంతో మురుగు నీరు రోడ్డుపైకి వస్తోందని సిపిఐ నాయకులు తెలిపారు.సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ దోమలు, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపల్ అధికారులు వెంటనే డ్రైనేజీ పనులు పూర్తి చేసి కాలువలను శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్థానికులతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు హుస్సేన్నా, సలాం ఖాన్, ఇస్మాయిల్, బాబు, సద్దాం తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**